## క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

క్రీడాపోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

తెలంగాణ చౌక్, డిసెంబర్ 20 : చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి రాందాస్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో సీఎం కప్ క్రీడాపోటీల్లో భాగంగా నిర్వహించిన జిల్లాస్థాయి పోటీలకు హాజరై, మాట్లాడారు. ఉత్తమ ప్రతిభ చూపి క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపిక చేయునున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో మొత్తం 15 రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు దేవత ప్రభాకర్, రాజు తదితరులు ఉన్నారు.

**ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు శ్రీ కొత్తకొండ నిఖిల్, S/o. పోచాలు, దోబివాడ, Po: రాంపూర్, కరీంనగర్ మండలం మరియు జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన భాళీస్థలం ప్లాట్ నెం. 47, దీని యొక్క విస్తీర్ణం: 150 చ॥గ॥, దీని యొక్క సర్వే నెం. 225A/A/3, 225E/3/2/3, అనుపురం రోడు, నాంపల్లి రెవెన్యూ గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా నాక్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబందించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తి పై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో. ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 20-12-2024 స్థలము: సిరిసిల్ల
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.
వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT KARIMNAGAR.
ABR No. M/KA 194 OF 2024
Between:-
**M/s.Margadarsi Chit Fund Private Limited, Karimnagar Branch.** ....Disputant.
AND
**V.Raju & Others** .... Opponents.

**NOTICE**

To,
**Opponent No.2. Lala Raju, S/o.Anjaiah, Record Asst., Sri Raja Rajeshwara Swamy Devasthanam, Vemulawada, Dist: RajannaSircilla. H.No.7-2-52, BaddiPochammaVeedhi, Vemulawada, Dist: Rajanna Sircilla.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted **24 JAN 2025** for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT KARIMNAGAR.
ABR No. M/KA 184 OF 2024
Between:-
**M/s.Margadarsi Chit Fund Private Limited, Karimnagar Branch.** ....Disputant.
AND
**K.Swapna & Others** .... Opponents.

**NOTICE**

To,
**Opponent No.3. More Sandhya Rani, W/o. Sampath,Staff Nurse, P.H.C., Chandurthi, Dist: Rajanna Sircilla. H.No. 8-5-35/2, Mallaram Road, Korutla Bus Stand, Sai Nagar, Vemulawada, Dist: Rajanna Sircilla. Opponent No.7. Siram Jaya, W/o.S Neel Armstrong, Head Nurse, Dist.Hospital, Rajanna Sircilla.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted **24 JAN 2025** for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT KARIMNAGAR.
ABR No. M/KA 193 OF 2024
Between:-
**M/s.Margadarsi Chit Fund Private Limited, Karimnagar Branch.** ....Disputant.
AND
**S.Manjula & Others** .... Opponents.

**NOTICE**

To,
**Opponent No.2. Sudhagoni Raju, S/o. Bhoomaiah, J.A.O., CESS.Ltd., Sircilla. H.No.6-3-117, Geetha Nagar, Sircilla. Present R/o. H.No.13-7/A, Indira Nagar, Indira statue down Road Vill:Thangalapally, Mdl: Thangalapalli, Dist:Rajanna Sircilla. Opponent No.4. Aleshwaram Naveen Kumar, S/o.Chandramouli, U.D.C., CESS.Ltd., Sircilla. H.No.8-3-5/1, Vidyanagar, Anjani Nagar, Vemulawada, Dist:Rajanna Sircilla.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted **24 JAN 2025** for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT KARIMNAGAR.
ABR No. 555 OF 2024
Between:-
**M/s.Margadarsi Chit Fund Private Limited, Karimnagar Branch.** ....Disputant.
AND
**T.Lavanya & Others** .... Opponents.

**NOTICE**

To,
**Opponent No.1. Thoutu Lavanya, W/o.Raju, H.No.8-1-97, Gandhi Nagar, Sircilla. Opponent No.2. Thoutu Raju, S/o.Chandraiah, H.No.8-1-97, Gandhi Nagar, Sircilla. Prop:M/s.Vinayaka Electronics & Home Appliances, Gandhi Nagar, Sircilla. Opponent No.4. Pandugu Prem Kumar, S/o.Sailu, S.A., Z.P.H.S., Vattemula, Mdl: Vemulawada, Dist:Rajanna Sircilla. Opponent No.5. Misala Shankar, S/o.Narsaiah, S.A., Z.P.H.S., Baddenapally, Mdl: Thangallapally, Dist: Rajanna Sircilla. H.No.4-2-57/2/1, Sidhartha Nagar, Sircilla.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted **24 JAN 2025** for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

పోలీసుల అదుపులో ఆటో కార్మికులు

## ఆటో కార్మికుల ముందస్తు అరెస్ట్

వేములవాడ, డిసెంబర్ 20 : ఆటో యూనియన్ కార్మికుల చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని పోలీసులు వేములవాడలో భగ్నం చేశారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఇచ్చిన పిలుపులో భాగంగా హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడికి వెళ్లేందుకు సిద్ధమవుతున్న ఆటో కార్మికులను శుక్రవారం వేములవాడ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. వేములవాడ ఆటో యూనియన్ మాజీ అధ్యక్షుడు బత్తుల దేవరాజు, మాజీ ప్రధాన కార్యదర్శి బొజ్జ సుకుమార్, గుడిసె వాసు, సయ్యద్ ఉమర్, మహ్మద్ రఫీలను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సుతో రాష్ట్రంలో కొన్ని వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఉపాధి లేక 72 మంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఉచిత బస్సులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆక్రమ ఆరెస్టులతో కార్మికులను ఆపుతున్నారు కానీ, మా ఆకలి కేకలు ఆర్థం చేసుకోలేకపోతున్నారనీ కార్మికులు వారు వాపోయారు.

## రాళ్లపేటలో రైతులకు విత్తన శుద్ధిపై అవగాహన

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 20 : తంగళ్లపల్లి మండలంలోని జిల్లెల్లలోని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల దత్తత గ్రామమైన రాళ్లపేటలో శుక్రవారం రైతులకు వరిలో విత్తన శుద్ధిపై అవగాహన కల్పించారు. రైతులకు కునారం సన్నాలు అనే వరి రకం విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, కళాశాల సహాయ ఆచార్యులు సతీశ్, సంపత్, రాళ్లపేట మాజీ సర్పంచ్ పరుషరాములు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును.
No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

సామూహిక భోజనాలతో నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

# ఉద్యమాలతోనే హక్కులు సాధిస్తాం

**11వ రోజు సామూహిక భోజనాలతో నిరసన**

కలెక్టరేట్, డిసెంబర్ 20 : సమగ్ర శిక్ష దీక్షలో భాగంగా 11వ రోజు శుక్రవారం సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో అర్థాకలితో ఉండాల్సివస్తోందని తెలిపేలా సామూహిక భోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించి, రుద్రంగి సీఆర్పీ శ్రీవాణి 'సోది అమ్మగా' నాటక ప్రదర్శన ఇచ్చారు. దీక్షకు బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగందుల వెంకన్న సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన హక్కులను సాధించుకునేలా పోరాటాలు చేయాలని, ఉద్యోగుల కనీస అవసరాలు తీర్చకుండా ప్రభుత్వం తాత్సారం చేయడం బాధాకరమన్నారు. ఉద్యోగుల పనికి తగ్గ వేతనాలు, బీమా, భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యతన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అన్ని విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## తరుచూ పట్టుపడితే కేసులు తప్పవు

**ఎస్పీ అఖిల్ మహాజన్**

మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, డిసెంబర్ 20 : మైనర్లు వాహనాలు నడుపుతూ తరుచూ పట్టుపడితే కేసులు నమోదు చేస్తామని ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. ఈ మేరకు.. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పట్టుపడిన మైనర్లకు, తల్లిదండ్రులకు సిరిసిల్ల పట్టణంలోని టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కౌన్సిలింగ్ నిర్వహించి, మాట్లాడారు. 18 ఏండ్లు నిండని పిల్లలకు తల్లిదండ్రులు, వాహనాల యజమానులు ఇచ్చే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఐదు రోజుల పాటు మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి, 285 వాహనాలు సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా కిరణ్‌గౌడ్

కిరణ్‌గౌడ్‌కు నియామకపత్రాన్ని ఇస్తున్న పరశురాములు

కోనరావుపేట, డిసెంబర్ 20: జాతీయ బీసీ సంఘం విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా పల్లిమక్త గ్రామానికి చెందిన కిరణ్‌గౌడ్ నియామకమయ్యారు.కాగా, శుక్రవారం జిల్లా అధ్యక్షుడు పరశురాములు నియామకపత్రాన్ని అందజేశారు. నేతలు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా క్షమాపణ చెప్పాలి

- ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసనలు
- పలు చోట్ల దిష్టిబొమ్మ దహనం

ఎల్లారెడ్డిపేట: నిరసన తెలుపుతున్న మాలమహానాడు నాయకులు

కలెక్టరేట్, డిసెంబర్ 20 : అమిత్ షా క్షమాపణ చెప్పాలి కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు అరుణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముక్తికాంత అశోక్ డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేయగా, పోలీసులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం రమేశ్, మాల మహానాడు నాయకులు రాగుల రాములు ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సూరం పద్మ, ఎస్ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు మందా అనిల్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గణేశ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేశ్ డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమేశ్ చంద్ర, ఎస్ఎఫ్ఐ సహాయ కార్యదర్శి గుండెల్లి కల్యాణ్ నాయకులు సాయి, భరత్, శివ, వేణు పాల్గొన్నారు.

ముస్తాబాద్, డిసెంబర్ 20 : కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా బీఆర్ అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మండలంలోని ఆవునూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం మాల కమిటీ సభ్యుడు ఆమిత్ షా దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

కోనరావుపేట, డిసెంబర్ 20 : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం ఎదుట మాల మహానాడు ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. పార్లమెంట్ సభలో అంబేద్కర్‌ను ఏకవచనంతో సంబోంధించిన అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక్కడ మాల మహానాడు సభ్యులు ఉన్నారు.

వేములవాడ రూరల్, డిసెంబర్ 20 : వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

**పార్లమెంట్‌లో అంబేద్కర్‌ను కేంద్రమంత్రి అమిత్‌షా హేళన చేస్తూ వ్యాఖ్యలు చేశారని దళిత, బహుజన సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా నిరసనలు తెలిపారు. పలు చోట్ల ఆయన దిష్టిబొమ్మలను దహనం చేశారు.**

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 20 : మండలకేంద్రంలోని పాత బస్టాండ్‌లో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేసి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్‌ను అవహేలన చేసి మాట్లాడడం సిగ్గు చేటని మాలమహానాడు మండల కమిటీ అధ్యక్షుడు ఎడ్ల సందీప్ విమర్శించారు. ఇక్కడ మాలమహానాడు నాయకులు రొడ్డ రామచంద్రం, ఎడ్ల రాజ్‌కుమార్, గడ్డం జితేందర్, పాటి నర్సింలు, రామిండ్ల దేవదానం, నీరటి భాను, రేసు శంకర్, గునిగంటి చిరంజీవి, లింగాల సందీప్, సామల్ల దేవరాజు ఉన్నారు.

కోనరావుపేటలో ..

చందుర్తి, డిసెంబర్ 20 : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర హోం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. మాల మహానాడు జిల్లా కన్వీనర్ నీరటి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల కమలాకర్, నాయకులు దేవ స్వామి సభ్యులు ఉన్నారు.

ముస్తాబాద్ : నిరసన తెలుపుతున్న అంబేద్కర్ మాల మహానాడు యువజన సంఘం నాయకులు

విశ్వబ్రాహ్మణ సంఘం సమావేశం మందిరానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

## మందిరానికి భూమిపూజ

ముస్తాబాద్, డిసెంబర్ 20 : మండలకేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం సమావేశ మందిరానికి శుక్రవారం సంఘ నాయకులతో పాటు వివిధ పార్టీల నాయకుల చేతుల మీదుగా భూమిపూజ చేశారు. ఏసీడీపీ నిధులు రూ. 4 లక్షలతో సమావేశ మందిర నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. మరి కొంత నిధులు దాతలు, సంఘ సభ్యుల సహకారంతో భవనాన్ని పూర్తి చేసేందుకు సంఘ నాయకులు తీర్మా నం చేశారని, మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సద్గునాచారి, ఆలయ కమిటీ చైర్మన్ ఓరుగంటి తిరుపతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజారాం మట్టా వెంకటేశ్వర్ రెడ్డి, బొంపల్లి సురేందర్రావు సర్వర్ పాసా, శ్రీనివాస్ గౌడ్, రమేశ్ మేర్గు అంజా గౌడ్, గంగాధర్, విశ్వనాథం మండల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కార్యవర్గం ఎన్నిక..

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 20 : గొల్లపల్లి రేణుకామాత ఆలయ ఆవరణలో గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొండా స్వామిగౌడ్, ఉపాధ్యక్షుడిగా కొండా పెద్ద నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా పందిల్ల రవికాంత్, కోషాధికారిగా ఆకుల నాగభూషణంను ఎన్నుకున్నారు.

## తప్పిపోయిన చిన్నారి అప్పగింత

హన్సికను అప్పగిస్తున్న సీఐ

వేములవాడ, డిసెంబర్ 20 : పట్టణం లో ఓ వివాహ వేడుకకు వచ్చి న సందర్భంలో రెండేళ్ల చిన్నారి తప్పిపోవడంతో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి బాలికను అప్పగించిన సంఘటన శుక్రవారం జరిగింది. వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ కథనం మేరకు.. వేము లవాడ పట్టణంలోని హరిహర ఫంక్షన్ హాల్ వద్ద రెండేళ్ల బాలిక హన్సిక తప్పిపోయింది. జగిత్యాల జిల్లా కోడిమ్యాల నుండి రమేశ్-రమ్య దంపతులు గురువారం బందువుల పెళ్లి కోసం వేములవాడకు వచ్చినట్లు తెలిపారు. రాత్రి బందువుల ఇంటి వద్దనే ఉండగా ఉదయం బాలిక కనిపించకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం అందించారని చెప్పారు. దర్యాప్తులో భాగంగా ప్రభు అనే యువకుడికి పాపం దొరకడంతో పోలీస్‌స్టేషన్‌లో అప్పగించాడన్నారు. తల్లిదండ్రులకి క్షేమంగా బాలికను అప్పగించామని వారు తెలిపారు. ఏఎస్ఐ సోని, బాలిక బంధువులు ఉన్నారు.

## టిప్పర్ నంబర్ ప్లేట్ మార్చిన వ్యక్తి రిమాండ్

వేములవాడ రూరల్, డిసెంబర్ 20 : వేములవాడ పట్టణ పరిధిలో ఇసుక అక్రమంగా తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకోగా, నంబర్ ప్లేట్‌ను మార్చిన ఓనర్‌ను అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపినట్లు సీఐ వీరప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మూడు రోజుల క్రితం వేములవాడ పట్టణంలోని నందికమాన్ వద్ద అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్‌ను సీజ్ చేశారు. కాగా, టిప్పర్ నంబర్ ప్లేట్‌ను మార్చారని తెలియడంతో ఓనర్ అనుముల భాస్కర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలినట్లు తెలిపారు.

## ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన

ఓటు హక్కు వినియోగించుకునేందుకు క్యూలో విద్యార్థులు

కోనరావుపేట, డిసెంబర్ 20 : మండలంలోని కొలనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల నియామవళిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎన్నికలు ఏ విధంగా నిర్వహిస్తారు. ప్రజాప్రతినిధులను ఎలా ఎన్నుకుంటారు. అనే అంశాలపై విద్యార్థులకు వివరించా రు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడిగా శ్రీనివాస్

శ్రీనివాస్

కోనరావుపేట, డిసెంబర్ 20 : జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడిగా నాగారం గ్రామానికి చెందిన కే శ్రీనివాస్ నియమాకమ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు మ్యాక పరుషరాములు నియామకపత్రాన్ని అందజేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ నియామాకనికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## గుడి పునర్నిర్మాణానికి భూమిపూజ

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 20 : మండల కేంద్రంలోని రేణుకామాత ఆలయ పునర్నిర్మాణానికి గౌడ సంఘం, పలు పార్టీల నాయకులు భూమిపూజ చేశారు. శుక్రవారం ఆలయ నిర్మాణం సందర్భంగా వేదపండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, బీజేపీ నాయులు లక్ష్మారెడ్డి, బందారపు లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు గౌస్, నంది కిషన్, సంతోష్‌గౌడ్, నాయకులు పందిల్ల పరశురాములు, శ్రీనివాస్, నాగుల ప్రదీప్ ఉన్నారు.

## అనారోగ్యంతో డప్పు కళాకారుడి మృతి

వీర్నపల్లి, డిసెంబర్ 20: అనారోగ్యంతో డప్పు కళాకారుడు మృతి చెందిన ఘటన మండలంలోని అడవిపదిరలో జరిగింది. గ్రామానికి చెందిన మాట్ల బాబు అలియాస్ డప్పు బాబు (38) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. తెలంగాణ ఉద్యమ సమయంలో, బహుజన వేదికల మీద ప్రదర్శనలు పాల్గొన్నాడు. కోనరావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాలకు చెందిన డప్పు కళాకారులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు. మృతుడికి భార్య, కూతురు ఉంది.

## బాధిత కుటుంబాలకు కొండూరి రవీందర్‌రావు పరామర్శ

ముచ్చర్లలో బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న కొండూరి

గంభీరావుపేట, డిసెంబర్ 20: మండలకేంద్రంతో ఆయా గ్రామాల్లోని బాధిత కుటుంబాలకు శుక్రవారం నాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పరామర్శించారు. మండల కేంద్రంలోని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం తండ్రి శ్రీరాములు, అలాగే ముచ్చర్లలో బీఆర్ఎస్ నాయకుడు వంగ రవీందర్‌రెడ్డి తండ్రి కిష్టారెడ్డి, దమ్మన్నపేటలో వంగ చంద్రారెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆయన బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాజు, సింగిల్ విండో డైరెక్టర్ రాజవీర్, నేతలు రాజు, రాజిరెడ్డి, రాజలింగారెడ్డి, రమేశ్, రఘు తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం ..

ముస్తాబాద్, డిసెంబర్ 20 : మండలకేంద్రంలో శుక్రవారం జరిగిన పెళ్లి వేడుకల్లో కేడీసీసీడీ బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామానికి చెందిన కస్తూరి వసంత – నాగభూషణం కూతురు వివాహం మండల కేంద్రంలోని ఓ పంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ వేడుకల్లో రవీందర్‌రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## చందుర్తి మోత్కరావుపేట రోడ్డుకు స్టేజ్ వన్ అనుమతులు జారీ

**ఉత్తర్వులు విడుదల చేసిన ప్రభుత్వం**

చందుర్తి, డిసెంబర్ 20: చందుర్తి ఉమ్మడి మేడిపల్లి మండలాల ప్రజల చిరకాల కోరిక చందుర్తి మోత్కరావుపేట రోడ్డు నిర్మాణానికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. రోడ్డు నిర్మాణానికి స్టేజ్ వన్ అనుమతులు జారీ చేస్తూ కేంద్ర ప్రభుత్వం, మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాల్‌మెంట్, ఫారెస్ట్, క్లైమెట్ వారు అనుమతులు జారీ చేశారు. చందుర్తి మోత్కరావుపేట గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణం పూర్తయితే మేడిపల్లి మండల నుంచి వేములవాడ రాజన్న దర్శనానికి వెళ్లే భక్తులకు, హైదరాబాద్ వెళ్లే వారికి కూడా సమయం దూర భారం తగ్గనుంది. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చందుర్తి మోత్కరావుపేట రోడ్డు నిర్మాణం చేయాలని కోరుతూ గతంలో అనేక ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే, ప్రస్తుతం ప్రభుత్వ విప్ హోదాలో అటవీ శాఖ అనుమతులు మంజూరీ కోసం మంత్రులను, అధికారులను కోరారు. ప్రస్తుతం రోడ్డు నిర్మాణానికి స్టేజ్ వన్ అనుమతులు రావడంపై ప్రభుత్వ విప్ ఇందుకు సహకరించిన కేంద్ర మంత్రివర్యులకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అటవీ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు నిర్మాణానికి మొదటి దశ అనుమతులు రావడంపై మేడిపల్లి మండల ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

## డయల్ యువర్ డీఎంకు విశేష స్పందన

కలెక్టరేట్, డిసెంబర్ 20: సిరిసిల్ల ఆర్టీసీ డిపోలో నిర్వహించిన డయల్ యువర్ డీఎం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ మేరకు శుక్రవారం ఉ